



# కరపత్రం

SINCE 2014

బుధవారం జూలై 09 2025 | సంపుటి :0 | సంచిక :264 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్



» పలువురు కేంద్రమంత్రులతో భేటీ
» సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
» జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన

**న్యూఢిల్లీ,జూలై8:**
న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

» ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
» నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
» ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా

**హైదరాబాద్,జూలై8 :**
తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళు ,, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం.

2లో..

# ‘లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం’



**మహబూబాబాద్:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సవాళ్లపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తాము చేసిన సవాల్‌కు సిద్ధమేనని, కాకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభకు వచ్చి చర్చకు సిద్ధంగా కావాలన్నారు. ప్రజల పట్ల ఏ మాత్రం నిబద్ధత ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు రావాలని, తాము కూడా లెక్కలతో సహా వస్తామని, శాసనసభలోనే తేల్చుకుందామన్నారు మల్లు.ఈ మేరకు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ‘ ఒక పెద్ద మనిషి హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి...! నీకు అర్థం అయ్యింది ఏంటి..?, ముఖ్యమంత్రి.. మాజీ ముఖ్యమంత్రిని రమ్మని సవాల్ విసిరితే ఆయన్ను రానివ్వడం లేదు. CM సవాల్ ను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. కేసీఆర్‌ను రమ్మంటే ఆయన్ను రానివ్వకుండా ప్రెస్ క్లబ్ ఎవరో వచ్చి సవాళ్లు చేస్తున్నారు.

2 లో

# దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్:**
భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు.

**భద్రాచలం ఆలయ ఈవోపై దాడి**


ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ‘బీసీ’ బిల్లు ఆమోదించకపోతే రైల్‌రోకో: ఎమ్మెల్సీ కవిత



**దిల్లీ:**
బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించకపోతే జులై 17న రైల్‌రోకో చేస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడతామని చెప్పారు. రైల్‌రోకోకు మద్దతు కోరుతూ బుధవారం అన్ని పార్టీలకు లేఖ రాస్తామని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం ఇవ్వాలి: మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దివ్యాంగులకు పింఛను ఇవ్వకుండా మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. దివ్యాంగులకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అందుకే ప్రభుత్వంపై పోరాటానికి తాము సిద్ధమైనట్లు చెప్పారు. దీనిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులను కలిసి మద్దతు కోరుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మంగళవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావును కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

2 లో


# బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోండి: మంత్రి పొన్నం



**హైదరాబాద్:**
ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

మిగతాది 2లో

# సీఎంను గోకుడెందుకు..? తన్నిపిచ్చుకోవడమెందుకు..?



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎంతో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. కేటీఆర్ ఒక్క బూతు మాట మాట్లాడితే సీఎం పది తిట్లు తిడతారని అన్నారు. సీఎంను గోకడమెందుకు..?తన్నిపిచ్చుకోవడమెందుకని ప్రశ్నించారు జగ్గారెడ్డి. కేటీఆర్ చిన్నపిల్లల మాదిరి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## కారుచీకట్లో బ్రిక్స్ కాంతిరేఖ




ఒంటరి ప్రయాణంకన్నా సమష్టిగా ముందడుగు వేయటం ఎప్పుడూ మంచిదే. ఒకప్పుడు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల ద్వారా ప్రపంచ దేశాలను శాసించిన సంపన్న రాజ్యాలు ఇప్పుడు నేరుగా ఆ పని చేయాలనుకుంటున్నాయి. తమకు ఇన్నాళ్లూ అన్యాయం జరిగిపోయిందని ఆక్రోశిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాగిస్తున్న 'అధిక సుంకాల' బెదిరింపు ఆ కోవ లోనిదే. ఈ విషయంలో ట్రంప్ జయాపజయాలను చూశాక, ఇప్పుడు ఆయన్ను ప్రతిఘటిస్తున్న ఇతర సంపన్న రాజ్యాలు సైతం ఆ దోవకే పోతాయి. ఎవరికి వారు ద్వైపాక్షిక ఒప్పందాల్లో అధిక సుంకాల కోసం ఒత్తిళ్లు తెస్తారు. ఇలాంటి వర్తమాన పరిస్థితుల్లో బ్రిక్స్ వంటి ప్రాంతీయ కూటముల అవసరం, ప్రాముఖ్యత గతం కన్నా ఎంతో పెరిగాయి.ముఖ్యంగా సహజ వనరులు పుష్కలంగా వున్నా పేదరికంలో మగ్గుతున్న దక్షిణ దేశాల స్వరం వినిపించటానికి బ్రిక్స్ తోడ్పడుతోంది. ఆదివారం ప్రారంభమైన రెండు రోజుల బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందు ఈ నెల 2నుంచి ప్రధాని నరేంద్ర మోదీ అయిదు దక్షిణార్ధ గోళ దేశాల పర్యటన ప్రారంభించారు. ఘనా, ట్రినిడాడ్, టుబాగో, అర్జెంటీనా దేశాల్ని ఇప్పటికే సందర్శించగా... ఈ శిఖ రాగ్ర సదస్సు నిర్వహించిన బ్రెజిల్‌లో మంగళవారం కూడా పర్యటించి ఆ మరునాడు నమీబియా వెళ్తారు. ఆ దేశాల సమస్యల్ని స్వయంగా అవగాహన చేసుకోవటానికి ఈ పర్యటన దోహదపడింది. అందుకే... బ్రిక్స్ సదస్సులో ఆయన దక్షిణార్ధ గోళ దేశాల తరఫున బలంగా స్వరం వినిపించారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతూ కూడా ఆ దేశాలు వివక్షను ఎదుర్కొంటున్న వైనాన్నీ, వనరుల పంపిణీ, అభివృద్ధి, భద్రత వంటి అంశాల్లో వాటిని విస్మరిస్తున్న ధోరణినీ ప్రస్తావించారు. అంతర్జాతీయ వేదికల్లో వాటికి స్థానం లేకపోవటాన్ని ఎత్తి చూపారు. అంతక్రితం మాటెలా ఉన్నా కనీసం బ్రిక్స్ ఆవిర్భావం తర్వాతైనా దక్షిణార్ధ గోళ దేశాల్లో పర్యటించి వాటితో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకోవాలని గత ప్రధానులు అనుకోలేదు. మన ప్రధానొకరు ఘనా పర్యటించటం ఇదే తొలిసారైతే, అర్జెంటీనాకు వెళ్లటం 57 ఏళ్ల తర్వాత మొదటిసారి.బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాలతో తొలుత ఏర్పడిన బ్రిక్స్‌లో దక్షిణాఫ్రికా చేరగా, తాజాగా చేరిన ఇండొనేసియాతో కలుపుకొని మొత్తం సభ్యదేశాలు 11 అయ్యాయి. భాగస్వామ్య దేశాలు తొమ్మిది, ఆహ్వానిత దేశాలు ఎనిమిది వుండగా, రియో డీ జెనీరో సదస్సుకు ఏడు అంతర్జాతీయ సంస్థల చీఫ్‌లు హాజరయ్యారు. సంస్థ పరిధి విస్తృతం అయ్యేకొద్దీ దాని బాధ్యతలు పెరుగుతాయి. ఆ మేరకు అంతర్జాతీయ వ్యవహారాల్లో దాని ప్రభావం కూడా ఎక్కువవుతుంది. అయితే అందరిదీ ఒక్క గొంతు అయినప్పుడే, ఉమ్మడి ప్రయోజనాల కోసం సభ్య దేశాలన్నీ అంకిత భావంతో పనిచేసినప్పుడే అది ప్రభావవంతమైన పాత్ర పోషించగలుగుతుంది.ప్రపంచం శరవేగంగా మారుతోంది. కరోనా మహమ్మారి విరుచుకు పడ్డాక సంపన్న రాజ్యాలు సైతం కుదేలయ్యాయి. జననష్టంతో పాటు లాక్‌డౌన్ కారణంగా చాలా ఆర్థిక వ్యవస్థలు కుప్ప కూలాయి. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ రెండోసారి వచ్చాక పాత విధానాలకు పాతరేసి కొత్త కొత్త నిబంధనలతో ప్రపంచ దేశాలను ఊపిరాడకుండా చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక,సాంకేతిక, విద్యారంగాల్లో పరస్పరం సహకారం పెంచుకోవటానికీ, ఎదగటానికీ బ్రిక్స్ వంటిసంస్థలు దోహదపడతాయి. ప్రపంచ సంపద పెరగాలన్నా, ఆ సంపద సక్రమంగా పంపిణీ కావా లన్నా ఇటువంటి సంస్థల అవసరం ఎంతో ఉంటుంది.ఉగ్రవాదం తరచు కోరలు చాస్తున్న తీరుపై బ్రిక్స్ ఆందోళన వ్యక్తం చేయటంతోపాటు ఆ విష యంలో ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్న దేశాలను తూర్పారబట్టడం చైనా వంటి దేశాల కళ్లు తెరిపించాలి. ఉగ్రదాడులు జరిగిన ప్రాంతాన్ని బట్టి, ఆరోపణలొచ్చిన సంస్థలను బట్టి భిన్న వైఖరుల్ని తీసుకుంటున్న చైనా వంటి దేశాలకు బ్రిక్స్ డిక్లరేషన్ చెంపపెట్టు. పాకిస్తాన్‌లో ఆశ్రయం తీసుకుంటూ ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ వంటివారిపై చర్య తీసుకోవాలని భద్రతామండలిలో వచ్చిన తీర్మానాన్ని వీటో చేసిన ఘనత చైనాది.ఇలాంటి ధోరణి వల్ల ఉగ్రవాదం బలపడుతుందే తప్ప తగ్గదు. తమ వరకూ రాలేదని, తమకు నష్టం జరగలేదని భావించి ఉగ్రవాదంపై ఉదాసీన వైఖరి అవలంబిస్తే అలాంటి దేశాలు సైతం నష్టపోక తప్పదు. పాకిస్తాన్‌లో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో పాలుపంచుకుంటున్న చైనా టెర్రరిస్టుల నుంచి సమస్యల్ని ఎదుర్కొనటం దీన్నే రుజువుచేస్తోంది.సంపన్న రాజ్యాల కూటమి జీ–7 సదస్సుకు గత నెలలో పరిశీలక హోదాలో హాజరైన మన దేశం ఇప్పుడు బ్రిక్స్‌లో ప్రధాన పాత్ర పోషించింది. సదస్సుకు రష్యా, చైనా అధినేతలు వేర్వేరు కారణాల వల్ల రాలేదు. రష్యా అధినేత పుతిన్‌పై ఉక్రెయిన్ దురాక్రమణకు సంబంధించి అంత ర్జాతీయ న్యాయస్థానంలో నేరారోపణలు ఉండటంతో రాలేక, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ నాల్సి వచ్చింది. ఇక షీ జిన్‌పింగ్ తరఫున ప్రతినిధి హాజరయ్యారు.వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవాల్సిన భారత్‌కు ఒకరకంగా ఇప్పటినుంచే బాధ్యతలు మొదలైనట్టు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక రకమైన అనిశ్చితి అలుముకుంది. ఇది మళ్లీ జవసత్వాలు పుంజుకోవాలంటే ఘర్షణ వాతావరణం సమసిపోవాలి. సామరస్య వాతావరణం ఏర్పడాలి. అందుకు బ్రిక్స్ ఆచరణ దోహదపడాలి.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

మొదటిపేజీ తరువాయి

బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

## 'లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం'

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రెస్‌క్లబ్‌కు రమ్మంటావా?, ముఖ్యమంత్రి రేవంత్.. మాజీ ముఖ్యమంత్రిని చర్చకు రమ్మని స్పష్టంగా చెప్పారు.. ముఖ్యమంత్రికి ఏ బేసిన్ గురించి తెలియదు. మళ్ళీ ఛాలెంజ్ చేస్తున్నా.. గోదావరి.. కృష్ణా జలాలు.. బేసిన్ గురించి.. ప్రజలకు తెలియ జేయడానికి చర్చించడానికి సిద్ధం. అసెంబ్లీలో చర్చకు మాజీ ముఖ్యమంత్రి రావాలి' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం ఇవ్వాలి: మందకృష్ణ మాదిగ

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఈ నెల 13 నుంచి దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సమావేశాలు జిల్లాల్లో నిర్వహించనున్నట్లు మందకృష్ణ తెలిపారు. ఆగస్టు 13న చలో దివ్యాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైతే హామీలు ఇచ్చారో అదే ఎల్బీ స్టేడియంలో సభ పెడుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం ఇచ్చే విధంగా ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోండి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శానిటైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సీఎంను గోకుడెందుకు..? తన్నిపిచ్చుకోవడమెందుకు.?

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు తిడితే పడేవారు ఎవరూ లేరన్నారు. కేటీఆర్ ఒకటి అంటే పది మాటలంటామని ఇందులో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితే లేదన్నారు జగ్గారెడ్డి. జులై 8న గాంధీభవన్ లో మాట్లాడిన జగ్గారెడ్డి.. ఈ మధ్య కేటీఆర్ తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళ్తున్నారు. నెలకు 20 రోజులు కేటీఆర్ విదేశాల్లోనే గడుపుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కేటీఆర్ కు బహుశా తెల్వదు. రాష్ట్ర హక్కులను కాపాడేందుకే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. పదేండ్లు పాలించిన కేసీఆర్ ఏనాడైనా కేంద్రం దగ్గరకు వెళ్లారా?. కేటీఆర్ తీరు చిన్న పిల్లల మాదిరి ఉంది. మీరు మాట్లాడేదాన్ని బట్టే మా తీరు ఉంటుంది.

సీఎంతో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదు. సీఎంను గోకుడెందుకు..తన్నిపిచ్చుకోవడం ఎందుకు .?. కేటీఆర్ సర్పంచ్ గా గెలిచారా? జడ్పీటీసీగా గెలాచారా?. కేటీఆర్ కు డక్కాముక్కీలు ఎలా తెలుస్తయ్. వాళ్ల నాన్న సీటు ఇస్తే డైరెక్ట్ ఎమ్మెల్యే అయ్యాడు. మేం ఎన్నో వ్యయప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం. అనుభవంతో కూడిన రాజకీయం మాది. మా అనుభవం ముందు కేటీఆర్ జీరో. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు. కేటీఆర్ ఒకటి అంటే మే పది మాటలంటాం. గాడిదలంటే పడేవాళ్లు ఎవరూ లేరిక్కడ. ఐదేళ్లు పాలించాలని ప్రజలు మాకు అవకాశం కల్పించారు. ప్రజాపాలన అందించాలనేదే మా లక్ష్యం. మీరు ఒక్క తిట్టుతిడితే సీఎం పది బూతులు తిడతాడు. ఇందులో కాంప్రమైజ్ అయ్యేదే లేదు . కేటీఆర్ కవిత దెబ్బలకు తట్టుకోలేకపోతున్నారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కేటీఆర్ ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంటుండు అని అన్నారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు**
**ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి**
**కారులో మంటలుచెలరేగడంతో నలగురి దేహాలు బుగ్గి**

అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ– వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు– తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

## మదనపల్లె దస్త్రాల దహనం కేసులో ఆర్డీవో అరెస్ట్

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దస్త్రాల దహనం కేసులో మాజీ ఆర్డీవో మురళిని సీఐడీ అధికారులు అరెస్టు చేశారు.అనంతరం సుప్రీంకోర్టు ఆదేశానుసారం బెయిల్‌పై విడుదల చేశారు. దస్త్రాల దహనం ఘటన తర్వాత పరారీలో ఉన్న మురళి కోసం సీఐడీ అధికారులు మదనపల్లె, తిరుపతి, హైదరాబాద్‌లో విస్తృతంగా గాలించారు. చివరికి తిరుపతి కేఆర్ నగర్‌లో ఉన్నట్లు– తెలుసుకొని అరెస్టు చేసినట్లు– సీఐడీ డీఎస్పీ వేణుగోపాల్, సీఐ చంద్రశేఖర్ వెల్లడించారు. అంతకుముందు మురళి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో అతడు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం అరెస్టు అనంతరం బెయిల్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయన్ను అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అమరావతిలో అనుమతుల్లో జాప్యం లేదు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సమీక్ష నిర్వహించారు. రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందనే దానిపై చర్చించారు. ఈ సమీక్షకు ఆయా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. కాగా, ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో సీఎం మాట్లాడారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మత సంస్థలు, ఐటీ–, టెక్ పార్కులు ఉన్నాయి. అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని, జాప్యం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో స్థలాలు పొందిన వాళ్లు నిర్దేశిరచిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని సీఎం స్పష్టం చేశారు. కాగా, నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని 3 సంస్థలు, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థల ప్రతినిధులు చెప్పారు. దీంతో ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీని ప్రభుత్వం తీసుకుంటోంది.

# గిరిజన పండుగ .. శీత్ల భవాని వేడుక

# సాంప్రదాయ వస్త్రాలతో పూజలు

## - నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు తరలిన గిరిజనులు

**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

శీత్ల భవాని అంటే చల్లని తల్లి అని అర్థం. గిరిజనుల ఆరాధ్య దైవం శీత్ల భవాని అమ్మవారి వేడుకలు ఘణంగా జరిగాయి.
మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్రాపూర్,డబ్బ,వేములకుర్తి, తిమ్మాపూర్ తండ, ఫకీర్ కోండాపుర్ తండాలు శీత్ల భవాని ఉత్సవాల కోసం ఒక్కరోజు ముందుగానే ముస్తాబయ్యాయి.
అడవి బిడ్డల ప్రత్యేక పండుగగా శీత్ల భవానిని వేడుకుంటారు.వర్షాకాలం ఆరంభమై పెద్దపూసల కార్తీలో గిరిజన తండాలో శీత పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. జూలై తొలి, రెండో మంగళవారాల్లో సంప్రదాయ బద్దంగా పండుగ జరుపుకుంటారు. తండాల పోలిమేరల వద్ద శీత్ల భవాని ని ప్రతిష్టించి యువతులు బోనాలు,తదితర పూజ సామగ్రి ని నైవేద్యం ను ఎత్తుకుని అక్కడికి చేరుకుంటారు. కోళ్ళు, మేకలు, గొర్రెలను బలిచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. పశువులన్నింటినీ ఒక చోట చేర్చి బలి ఇచ్చిన మేక పేగు మీదుగా వాటిని దాటిస్తారు.బావి నుంచి తెచ్చిన నీటిని వాటిపై చల్లుతారు. ఆ కారణంగానే దీనికి దాటుడు పండుగగా పేరొచ్చింది.గిరిజన యువతుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

### - నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు


వన దేవతలకు మెక్కులు చెల్లిస్తున్న మహిళలు


- శీత్ల భవాని అమ్మవారికి నైవేద్యం సమర్పణ


-సాంప్రదాయ వస్త్రాలతో మహిళలు


-నైవేద్యం తో అడవిలోనికి వస్తున్న తండా వాసులు

శీత్ల భవాని వేడుకలను పురస్కరించుకుని ఉదయమే గిరిజనులు తండాల నుండి నైవేద్యాలతో ఊరేగింపుగా అటవీ ప్రాంతానికి తరలివెళి. అక్కడ తమ దేవతలైన శీత్ల భవాని, తుల్జా భవాని, మసూరి భవాని, అంబ భవాని, దుర్గా భవాని, మాతలకు మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లపాపలు, పశు సంపద బాగుండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురువాలని పూజలు చేశారు. అనంతరం గిరిజన మహిళలు నృత్యాలు చేశారు.శీత్ల భవాని తల్లిని ప్రధాన దేవతగా కొలుస్తారు. పెళ్లికాని యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మంచి వరుడు దొరకాలని వేడు కున్నారు. మూడురోజుల పాటు జరుపుకునే ఈ పండుగ కోసం సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా స్థిరపడినవారు


-అమ్మవారికి పూజలు చేస్తున్న గిరిజనులు

సైతం స్వగ్రామాలకు చేరుకుని ఉత్సవాలలో పాల్గొన్నారు.

### - ప్రతి సవత్సరం తండలో ఉత్సవాలు భూక్య దత్తాద్రి నాయక్ .. వేములకుర్తి


-భూక్యా దత్తాద్రి నాయక్,వేములకుర్తి తండా నాయకుడు


-భూక్యా లలితా బాయి


-భూక్యా జమునా బాయి

ప్రతి సవత్సరం శీత్ల భవాని అమ్మవారికి తండాలోని ప్రతి ఇంట్లో నుండి నైవేద్యంతో అడవిలో ఉన్న అమ్మవారికి సాంప్రదాయ బద్దంగా వెళ్ళి మొక్కులు చెల్లించి. పిల్లా పాప, పాడి పంటల ను చల్లంగా చూడాలని అమ్మను వేడుకని వనం లోనే వనభోజనాలు చెసివస్తాం అని కరపత్రంతో అన్నారు.

### - అమ్మవారిని కొలిస్తే కోరికలు నెరవేరుతాయి - భూక్య లలిత బాయి

శీత్ల భవాని అమ్మవారిని కొలిస్తే కోరికలు నెరవేరుతాయి. పశుసంపద, పంటలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పండగ రోజు అమ్మవారిని కొలుస్తాం. పిండి నైవేద్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకుంటాం.
ఏటా ఇదే మాసంలో పండుగ జరు పుకోవడం ఆనవాయితిగా వస్తుందని అన్నారు.

### - సాంప్రదాయ బద్ధంగా వెళ్ళి పూజిస్తున్నాం జమునా బాయి

గత కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా వర్షాకాలం మెదలు తండాలలో ఉత్సవాలు జరుగుతున్నాయని, ఆచారంగా వస్తున్న ఉత్సవాలలో మహిళలు, చిన్నారులు గిరిజన సాంప్రదాయం ప్రకారం డప్పు చప్పుళ్ళతో మహిళలు, చిన్నారులు ఆటా పాటలతో అటవీ ప్రాంతం చేరుకొని అమ్మవారిని పూజించి మొక్కులు చెల్లించుకుంటామని జమునా బాయి కరపత్రంతో అన్నారు.

### - ఆదిశక్తి అమ్మవారి రూపాలలో శీతల భవాని ఒక రూపం అని, శీతల అంటే చల్లని అని అర్థం అని జమునా బాయి వివరించారు

హిందీలో శీతల అనే పదము తోనే మన ప్రాంతంలో ఆదిశక్తి శీత్ల భవాని గా కొలువబడుతున్నదని అన్నారు.గ్రామ దేవతలుగా మన ప్రాంతంలో పూజించబడుతున్న ఎల్లమ్మ పోలేరమ్మ మహిషమ్మ మాదిరి గానే శీతల భవాని కూడా అమ్మవారి ఒక రూపమని అన్నారు.శివాజీ పూజించిన భవాని మాతను మేము శీతల భవానిగా పూజిస్తున్నామని ఆమె వివరించారు.

# సౌదీ అరేబియాలో బయటపడిన

# 8 వేల ఏళ్ల నాటి హిందూ దేవాలయం

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

### - గత నెల జూన్ 2 వ తేదీన వెలుగు చూసిన వార్త ఇది

సౌదీ అరేబియాలో 8000 సంవత్సరాల పురాతన హిందూ ఆలయం తవ్వకాల్లో బయటపడింది.ఆలయ అవశేషాలను అక్కడి పురావస్తు శాఖ కనుగొంది.ఆ పురాతన ఆలయానికి సంబంధించిన ఫొటోలను పురావస్తు శాఖ సోషల్ మీడియాలో షేర్ చేసింది.సౌదీ రాజధాని రియాద్ కి నైరుతి దిశలో వున్న అల్ రఫా ప్రాంతంలో 8000 ఏళ్ల నాటి ఆలయ అవశేషాలు బయటపడ్డాయని పురావస్తు శాఖ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఈ విషయం పురావస్తు శాఖలో ఓ మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. ఈ ఆలయ అవశేషాలు బయటపడటంతో ఆ ప్రాంతంలో పురాతన నాగరికతలు ఎలా వుండేదో తెలిసి వచ్చింది. అత్యంత మన్నికైన రాతితో ఈ ఆలయ నిర్మాణం జరిగిందని, దీనిని నిర్మించిన సృష్టికర్తల నిర్మాణ నైపుణ్యం అమోఘమని పురావస్తు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.ఇక, హిందూ ఆలయంలో మాత్రమే ఉండే బలిపీఠాల అవశేషాలు కూడా బయటపడ్డాయి. అంతేకాకుండా ఈ అవశేషాలు బయటపడటంతో అల్ఫా ప్రాంతంలో పురాతనంగా వున్న వారి ఆచారాలు, పద్ధతులు, మతపరమైన వేడుకలు ఎలా జరిగేవి తెలిసి వస్తుందని అధికారులు అన్నారు.ఈ ఆలయం “నియోలిథిక్” యుగానికి చెందిందని తెలుస్తున్నది.ముఖ్యంగా 2807




సమాధులను కూడా వెలికితీసింది.పురాతన ఖనన పద్ధతులు, సామాజిక నిర్మాణాలు ఎలా వుంటాయో ఇవి చెప్పాయి.8000 క్రితం ఈ ఆలయం కేంద్రంగా ప్రజలు ఎక్కువగా పూజలు చేసేవారని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా వుండేదని శాస్త్రవేత్తలు తెలిపారు.మరోవైపు ఈ నాగరికత రహస్యాలను మరింత ఛేదించడానికి పురాతన శాస్త్రవేత్తలు డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్, రాడార్, లేజర్ స్కానింగ్ లాంటి అత్యాధునిక సాంకేతికతను కూడా ఉపయోగించారు.

### - ప్రపంచంలోని ప్రతి మూల మూలన విస్తరించిన హిందూ ధార్మిక జీవన ఆనవాళ్ళు బయట పడుతూనే ఉన్నాయి

సైబీరియా ఎడారుల్లో,ఆస్ట్రేలియా దేశం అంతటా తవ్వకాల్లో హిందూ దేవీ దేవతల విగ్రహాలు,మందిరాల అవశేషాలు బయట పడుతున్నాయి.ఆర్కిటిక్ మహా సముద్రం నుండి అంటార్కిటికా మంచు ప్రాంతాల్లో సైతం హిందూ జీవన ఆనవాళ్ళు ప్రస్పుటంగా వెలుగు








చూస్తున్నాయి.కాల క్రమంలో బర్బరీక జాతుల పాశవిక దాడుల్లో మబ్బుల చాటుకు వెళ్ళిన హైందవ సనాతన జీవన విశేషాలు తన్నుకుంటూ బయటకు వస్తున్నాయి.హైందవ సనాతన ధర్మం మళ్ళీ విశ్వ ధర్మంగా వెలుగొండడం ఖాయమని ఎందరెందరో విజ్ఞులు చెబుతున్న మాటలు నిజమౌతున్నాయని అనిపిస్తున్నది.

# బోడుప్పల్ దళితులకు న్యాయం చేయాలి

## - కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



బోడుప్పల్ దళిత రైతులకు ల్యాండ్ పూలింగ్ కు సంబంధించిన భూమి తొందరలో కేటాయించాలని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి గారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.నిన్న మంగళవారము మల్లారెడ్డి గారు బోడుప్పల్ లోని సర్వేనెంబర్ 63/2 నుండి 63 బై 25 వరకు గల రెండు వందల ముప్పై నాలుగు ఎకరాల ల్యాండ్ పూలింగ్ ఆగిపోవడం వల్ల పేద దళితులకు తీరని అన్యాయం జరుగుతున్నదని, ఆ దళితులకు తగిన న్యాయం చేయవలసిందిగా మల్లారెడ్డి గారు కలెక్టర్ ను కోరారు. ఆగిపోయిన ల్యాండ్ పూలింగ్ ను వెంటనే పూర్తి చేయాలని, ప్రతి ఒక్క రైతుకు మూడు వల మూడు వందల గజాలు అలాట్ మెంట్ చేయాలని, దళిత రైతులను వెంటబెట్టుకొని కలెక్టర్ను కలిసి విజ్ఞాపన పత్రం అందించారు.విషయము విన్న జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి గారు మాట్లాడుతూ రైతులకు త్వరలో అలాట్మెంట్ లెటర్ ఇస్తాము అని హామీ ఇచ్చారు.ఈ ఈమావేశం లో MLA గారి తో పాటు కాంగ్రెస్ నాయకుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మంద సంజీవ రెడ్డి, మీసాల కృష్ణ చిన్న, గాలా కుమార్, చంటి శ్రీను, రాపోలు ఉపేందర్, కే.నర్సింహా తో పాటు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రాయితీ పైన కంది విత్తనాల పంపిణీ

**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**


విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం (NFSM) కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలకేంద్రం లోని రైతు వేదికలో ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధ్వర్యం కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించి పప్పు జాతి పంటలు విస్తీర్ణన్నీ పెంచి తద్వారా ఆహార భద్రత సాధించడం,నేల ఆరోగ్యాన్ని కాపడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ ఎఓ పెర్కోన్నారు.100% రాయితీ పైన విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఎఇఓ లు వినోద్, రవళిక, సాయికృప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బియల్ఓ లు అవగాహన కలిగి ఉండాలి

### - మాస్టర్ ట్రైనర్ అందె శివప్రసాద్

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్స్ శ్రీ పెరంబుదూరి లింబగిరి స్వామి, అందె శివ ప్రసాద్, వినోద్ లు ఎస్.ఐ.ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొరకు ఓటరు శుద్ధీకరణ, ప్రామాణికరణ లో భాగంగా, ఫాం 6,7,8 పైన అవగాహన కల్పించారు.శిక్షణ లో భాగంగా ఓటర్లతో ఏ విధంగా నడుచుకోవాలో చెబుతూ సూచనలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్ బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



బిఎల్ఓ లతో మాస్టర్ ట్రైనర్స్

# ఇల్లందకుంటలో వైఎస్ రాజశేఖరరెడ్డి.జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జులై 8**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి .1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు.వైఎస్సార్ "పీపుల్స్ లీడర్"గా పేరుగాంచారు. జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసింది.1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు.2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారు. ఈ సమయంలో "పాదయాత్ర" ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించారు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో,




అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అమలు చేసి ప్రజా బంధువు అయ్యారు, అందులో భాగంగానే, రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారు.ఫ్రీ ఎలక్ట్రిసిటీ (రైతులకు మొదటే రోజు నుంచి), "రాజీవ్ ఆరోగ్యశ్రీ" మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయంబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు.డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపిన శాంతి దూత కూడా ఆ మహానేతనే అని గుర్తు చేసుకున్నారు.ఎంతో గొప్పగా సంక్షేమాన్ని అందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పీపుల్స్ లీడర్ గా గుర్తింపు పొందిన ఆ మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఆదర్శం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ



కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు కనుమల్ల సంపత్ కనుమల్ల రామకృష్ణ బుర్ర రమేష్ గంగారం మహేష్ మారేపల్లి ప్రశాంత్ పెద్దిశివకుమార్ ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్ కోరుమిండ్ల చిరంజీవి మూడెత్తుల మల్లేష్ బొమ్మ శ్రీనివాస్ ఎడ్ల కృష్ణ రెడ్డి కార్మికుల రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీస రాజయ్య బండి మల్లయ్య మూడెడ్ల రమేష్ తెడ్ల బీరయ్య ఎంతిరుపతిరెడ్డి గుండారపు సాయికుమార్ మన్నాని రవి దంసాని తిరుపతి భోగం చిరంజీవి మారేపల్లి వంశీ భోగం పృథ్వీరాజ్ పెద్ద అభిలాష్ మురారి రాజు మంకు ఐలయ్య గూడెపు ఓదెలు మోత్కూరి శ్రీనివాస్ గొట్టే రాజశేఖర్ రావుల రాజబాబు మారేపల్లి వేణు తోడేటి మధు గంధం రవీందర్ రేణిగుంట రవీందర్ రేణిగుంట జానీ గొట్టే రాజశేఖర్ కొత్తూరు రాజేందర్ మారేపల్లి రమేష్ మురహరి రాజు రెడ్డి సారంగం జక్కు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



## వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన నివారణలో అర్పించారు.

**కరపత్రం ప్రతినిధి దిన పత్రిక మెదక్ నర్సాపూర్.**
మెద జిల్లా నర్సాపూర్ పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతిని పురస్కరించుకుని, ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ"వైఎస్సార్ నేడు లేకపోయినా, ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్న నేత. సామాన్య ప్రజల కోసం నిత్యం పోరాడిన గొప్ప నాయకుడు. ఆయన ఆశయాలే మనకు మార్గదర్శకాలు." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, నర్సాపూర్ %ూాజూ% చైర్మెన్ రాజు యాదవ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, దాడిగా నరేష్,సందీప్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, అశోక్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## రాజన్న ఆలయ సీ.సీ.కెమెరాల నిఘా నీడలో గాజుల గంపలు

- దయచూడు రాజన్న అంటున్న భక్తులు, పట్టణ ప్రజలు
- చోద్యం చూస్తున్న ఆలయ అధికారులు
- నా కెందుకులే అనుకుంటున్న రాజన్న ఆలయ ఎస్.పీ.ఎఫ్ సిబ్బంది
- అమ్ముకునే అన్ని అమ్ముకుని గాజుల గంపలు దర్జాగా రాజన్న ఆలయ మెట్లమీద వదిలేసి వెళుతున్న చిరు వ్యాపారులు.
- ముక్కు మీద వేలేసుకుని ఈ వింతను తిలకిస్తున్న భక్తులు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ జులై 8**
రాజన్న ఆలయానికి వెళ్లే మెట్లమీద గాజుల గంపలు పెట్టుకొని చిరువ్యాపారులు వ్యాపార నిమిత్తం మెట్లు మొత్తం కబ్జా చేసి పాదచారులు నడవడానికి వీలు లేకుండా దర్జాగా ఉదయం నుండి రాత్రి వరకు గాజులు అమ్ముకుని మిగిలినవి గంపలో పెట్టి వెళ్లిపోతున్నారు. వీరు చిరువ్యాపారం చేసుకోవడానికి దేవస్థానం అధికారులు వేరొక స్థలం కానీ దేవాలయం పైన షట్టర్లు నిర్మించి వారికి ఇచ్చినట్లైతే బాగుంటుందని భక్తులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు అందించాలి

- రైతు సంఘం మండల అధ్యక్షులు కాగిత లింగారెడ్డి



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 8**
ఈ సీజన్లో రైతులకు సరిపోయే యూరియా డి ఏ పి ఎరువులు అందుబాటులో సరిపోయినంత ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో లింగారెడ్డి మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎమ్మార్పీ ధర కంటే అదనంగా ఎరువులు అమ్ముతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా అధికారులు స్పందించి విచారణ చేయాలన్నారు. యూరియా అడిగిన రైతులకు లింకు పెట్టి రైతుకు అవసరంలేని కాంప్లెక్సు పెస్టిసైడ్స్ అడ్డగడుతున్నారన్నారు. డిస్ట్రిబ్యూటర్లే ఎక్కువ ధరకు తమకు దిగుమతి చేస్తున్నారని డీలర్లు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.
ఈ సమావేశంలో ఐలోని సాంబశివరెడ్డి,ఒల్లాల ప్రభాకర్, చింత కొండల్, మంగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఓసీఎల్ సి ఎస్ ఆర్ నిధులతో కుషాయిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరికరాలు ప్రారంభించిన ఈటల రాజేందర్








**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ:సూర్యుని చుట్టూ భూమి తిరిగినట్టు నేను మల్కాజిగిరి ప్రజల చుట్టూ తిరుగుతున్నాను. కాలుకు ముల్లు విరిగితే పన్నుతో పీకే సర్వీస్ చేసేవాడు నాయకుడు అని నమ్మేవాడిని నేను.పొలిటీషియన్ కి ప్రజలే వి.ఐ.పిలు.విద్య వైద్యం మా ప్రియారిటీ.ఐదు కోట్లు పెట్టి మూడు ప్రభుత్వ కళాశాలల బిల్డింగ్ కట్టిస్తున్న.విదేశాలలో విద్య ఉచితంగా అందిస్తున్నారు.కానీ మన దగ్గర లక్షల రూపాయల ఖర్చు అవుతుంది.డాక్టర్స్ పదేళ్ళు చదివిన తర్వాత కూడా నెలకు 52 వేలు జీతం ఇస్తున్నారు. వారికి కూడా మంచి రోజులు వస్తాయి అనుకుంటున్నా. పేదలకు సేవ చేయండి మీకు మంచి గుర్తింపు ఉంటుంది.వైద్యంలో అనుకోని ఖర్చు వస్తుంది.కాన్సర్ అనగానే భయపడిపోతున్నాం.అందుకే ముందుగా పరీక్షలు చేయించుకుంటే కాన్సర్ నుండి బయటపడవచ్చు అని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. అందుకోసం అనేక పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది.నేను ఆరోగ్య మంత్రిగా ఉన్నప్పుడు నిమ్స్, ఎం ఎన్ జె హాస్పిటల్ లో క్యాన్సర్ స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేయించాను. సి ఎస్ ఆర్ నిధులతో పెద్ద బిల్డింగ్ కట్టించాము.కాన్సర్ వస్తే డబ్బులు పోతాయి మనిషి పోతాడు.అందుకే ముందుగా పరీక్షలు చేయించుకోవడం అవసరం.ఆశ వర్కర్స్, ఏ ఎన్ ఎం లు ఉన్నారు. స్క్రీనింగ్ చేసి అవసరం అయిన వారందరికీ పరీక్షలు చేయించండి.ప్రజల సమస్యలు కేంద్ర బిందువుగా పని చేసిన నాయకులు ఎప్పుడు విఫలం కారు అని నా నమ్మకం.నేను మీ సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తున్నాను.ప్రభుత్వం ఆసుపత్రుల్లో డాక్టర్ త్యాగం చేస్తున్నారు.కరోనా సమయంలో డాక్టర్ సిబ్బంది అందించిన సేవలు వెలకట్టలేనివి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, మంకెన శ్రీనివాస్ రెడ్డి, శిల్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎన్ ఐ లేకుండా నడుస్తున్న పత్రికలపై కేంద్రం దృష్టి

**కరపత్రం ప్రతినిధి**
**తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో (ఐ&పి ఆర్ )శాఖలకు ఫిర్యాదులు**
**తెలంగాణ చరిత్ర (తెలుగు-ఇంగ్లీష్ డైలీ) జులై 8**
**న్యూఢిల్లీ న్యూస్ , సామ సిక్స్ టీవీ ఛానల్ చైర్మన్, తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు. డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఫిర్యాదుల సునామీ**

**న్యూఢిల్లీ/హైదరాబాద్:**
దేశవ్యాప్తంగా ఆర్‌ఎన్‌ఐ ( -ఆర్ ఎన్ ఐ) రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) నమోదు లేకుండా నడుస్తున్న అనధికార పత్రికలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా స్పందించనుంది. ఈ విషయంలో ప్రజా బోధన, సత్యపరిశీలన లక్ష్యంగా తెలంగాణ చరిత్ర తెలుగు%-%ఇంగ్లీష్ దినపత్రిక సామ సిక్స్ టీవీ న్యూస్ ఛానల్ చైర్మన్ డా. ఉప్పు రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో ఒక కీలక చర్య చేపట్టబడింది.తెలంగాణ రాష్ట్రానికి చెందిన "తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్" జాతీయ అధ్యక్షుడిగా, ఉప్పు రవీందర్ పటేల్ ఆయన నాయకత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాల సమాచార ప్రజాసంబంధాల శాఖల (ఐ%డ%పి ఆర్) కు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, డీపీఆర్‌వోలు కు స్పష్టమైన ఫిర్యాదులు. ఈమెయిల్ ద్వారా పోస్టు ద్వారా పంపబడ్డాయి.ఈ ఫిర్యాదుల్లో ముఖ్యాంశం ఏమంటే ౹ కొన్ని వ్యక్తులు ఆర్‌ఎన్‌ఐ నమోదు లేకుండా, చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పత్రికలు నడుపుతూ ప్రెస్ పాస్‌లు,



ప్రకటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడము వంటి అక్రమ ప్రయోజనాలు పొందుతున్నారు. ఇది చట్టాన్ని, ప్రజా విశ్వాసాన్ని, మీడియా ప్రామాణికతను కించపరిచే చర్య అని పేర్కొన్నారు.అధికారికంగా ప్రభుత్వ ప్రకటనలు, మీడియా పాస్‌లు ఇచ్చే సమయంలో ఆర్‌ఎన్‌ఐ నమోదు ఉన్న పత్రికలకే ఆ ప్రాధాన్యత ఉండాలన్న డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉన్న (ఐ%డ%పి ఆర్) కార్యాలయాలకు ప్రింటెడ్ ఫిర్యాదులు, ఈమెయిల్ ద్వారా పోస్టు ద్వారా ఆధారాలతో సహా పంపబడ్డాయి.

**డా. ఉప్పు రవీందర్ పటేల్ మాట్లాడుతూ:**

"ఇది మీడియా రంగాన్ని స్వచ్ఛంగా ఉంచాలనే లక్ష్యంతో చేపట్టిన చర్య. నిజమైన పత్రికలకు గౌరవం రావాలి. చట్టబద్ధత లేని ఫేక్ పత్రికలకు ఇక తావు ఉండకూడదు."
కీలకంగా డిమాండ్ చేసిన అంశాలు: మీడియాపై దాడులను. పూర్తిగా ఖండిస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్యన మీడియా ఛానళ్లపై దాడులు జరుగుచున్నవి వాటిని మా యూనియన్ ద్వారా పూర్తిగా ఖండిస్తున్నాము అవి చట్ట విరుద్ధము వాటికి కారకులైన అందరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ లేని పత్రికలకు ప్రభుత్వ పాస్‌లు, ప్రకటనలు ఇవ్వకూడదు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, డీపీఆర్వోలు నిజాయితీగా మీడియా గుర్తింపు పరిశీలించాలి చట్టబద్ధ మీడియాకు గుర్తింపు ఇవ్వాలి,. ఆర్ ఎన్ ఐ పత్రికలకు.ప్రకటనలు ఇవ్వాలి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అన్ని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు..ఆర్ ఎన్ ఐ న్యూస్ పేపర్ లో రిపోర్టర్ల అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ అదేవిధంగా ప్రతి ఒక్కరికి ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధానమంత్రి కి జిల్లా కలెక్టర్కు డి పిఆర్ఓలకు మెయిల్ ద్వారా పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు ఇతరులను తొలగించాలి ఈ చర్య కేంద్ర సమాచార శాఖ దృష్టికి వెళ్లగా, త్వరలోనే నూతన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది. ఇది దేశ వ్యాప్తంగా మీడియా పరిశ్రమలో పారదర్శకతకు దారి తీసే సంచలన చర్యగా నిలుస్తుందని అంచనా.ఇట్టి కార్యక్రమంలో పలు న్యూస్ పేపర్ లో పనిచేసే మీడియా మిత్రులు మురళి పటేల్ ప్రవీణ్ పటేల్, ప్రకాష్ పటేల్, మనోజ్ పటేల్, రామకృష్ణ. విజయ్ .భాస్కర్ రత్నాకర్. తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు